# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం | 05 డిసెంబరు, 2025 | పేజీలు :06


## హమాలీ కార్మికుల రేట్లపెంపు కోసం చర్యలు




వివరాలు మెయిన్‌లో

# అంతర్గాంలో విమానాశ్రయం ఏర్పాటు

### ఎమ్మెల్యే మక్కన్ సింగ్



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండల కేంద్రంలో ప్రతిపాదిత విమానాశ్రయం ఏర్పాటు స్థలాన్ని గురువారం ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా సాంకేతిక బృందం పరిశీలించింది. న్యూఢిల్లీ నుంచి వచ్చిన ఈ బృంద సభ్యులు అంతర్గాం, రాయదండి, పెద్దంపేటలోని ప్రభుత్వ భూములను పరిశీలించింది. అదేవిధంగా శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు గోదావరి నది పరివాహక ప్రాంతం, అంతర్గాంలో మూతపడిన స్పిన్నింగ్, వీవింగ్ భూములను కూడ పరిశీలించారు. ఈ సందర్భంగా రెవెన్యూ జిల్లా, మండల అధికారులు సర్వే బృందానికి భూముల వివరాల గురించి తెలిపారు. విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన స్థలం అంతర్గాం మండలంలో ఉందని, ప్రతిపాదిత భూముల వివరాలను మ్యాపు ద్వారా బృంద సభ్యులకు చూపించారు. మొత్తం ఇక్కడ 977 ఎకరాల భూమి అనువుగా ఉందని చెప్పారు. విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి సాధ్యాసాధ్యాల వివరాలను బృంద సభ్యులు సేకరించారు. అనంతరం బృంద సభ్యులు రామగుండం ఎన్టీపీసీ విద్యుత్తు ప్రాజెక్టు జ్యోతి భవన్ లో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్, అన్ని విభాగాలకు చెందిన జిల్లా ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు గురించి జిల్లా అధికారులతో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంతర్గాంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు విషయమై గతంలో తాను సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులతో చర్చించినట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు అనువైన స్థలం ఉందని వారి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.పూర్తిస్థాయిలో ఫిజిబిలిటీ రిపోర్టు తయారు చేస్తున్నామని త్వరలో ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని ఎయిర్ పోర్ట్ ఆఫ్ అథారిటీ ఇండియా సాంకేతిక బృంద సభ్యులు తెలిపారు. భవిష్యత్తులో ఎయిర్‌పోర్టు ఏర్పాటు వల్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రాంత ప్రజలు, పారిశ్రామిక ప్రాంతాల్లోని ఉద్యోగులు, వ్యాపారస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తప్పనిసరిగా ఈ ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రణాళికలు సిద్ధం చేస్తున్నదన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డిఓ గంగయ్య, అంతర్గం మండల తహసిల్దార్ తూము రవీందర్ పటేల్, జిల్లా విద్యుత్తు, నీటిపారుదల, రెవిన్యూ, భూగర్భ, గనులు, ఆర్ అండ్ బి, ప్లానింగ్, పోలీసు శాఖల ఉన్నతాధికారులు, ఎన్.టి.పి.సి., సింగరేణి ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృంద సభ్యులు అంతర్గాంలో స్థల పరిశీలన చేస్తుండగా, మూతపడిన స్పిన్నింగ్, వీవింగ్ మిల్లులకు చెందిన బర్మా, శ్రీలంక కాందీశీక కార్మికులు ఆందోళన చేపట్టారు. కార్మికులకు రావాల్సిన వేతన బకాయిలు చెల్లించి, ఇంటి నివాస స్థలాలను కేటాయించిన తర్వాతే విమానాశ్రయం ఏర్పాటు చేయాలని సంఘం నాయకులు జె.రామారావు, ఎ.నరసింహులు, ఈ.రవీందర్ కుమార్ లు డిమాండ్ చేశారు.

# సిపిఐ బలపరిచే అభ్యర్థులను గెలిపించాలి




వివరాలు మెయిన్‌లో

## రైతులు అధిక ఆదాయాన్నిచ్చే
# అరటి పంటలను సాగు చేయాలి



### జగిత్యాల జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జి.శ్యాంప్రసాద్

**ప్రజాపక్షం/జగిత్యాలరూరల్:**జగిత్యాల జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి జి.శ్యాంప్రసాద్ గురువారం జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామంలోని పలు అరటి తోటలను పరిశీలించడం జరిగింది. ఈ సమయంలో అరటి తోటలను ఆశించే వివిధ రకాల చీడ పీడల గురించి వాటి నివారణకు చేపట్టే చర్యల గురించి రైతులకు వివరించడం జరిగింది. రైతులు సాంప్రదాయ వరి పంటనే కాకుండా అధిక ఆదాయాన్నించే అరటి వంటి పంటలు కూడా సాగు చేయాలనీ, అరటి మొక్కలు నాటుకోవడానికి ఇది అనువైన సమయం అని, మొక్క నాటిన 9 నెలల తర్వాత దిగుబడి ప్రారంభమై 2 సంవత్సరాలు కొనసాగుతుందని తెలిపారు.

మెయిన్‌లో

# పారమిత విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్ల ప్రదానం

**ప్రజాపక్షం/కరీంనగర్:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో నిర్వహించిన 19వ జాతీయ స్థాయి జంబూరి క్యాంపులో ప్రతిభ చూపిన పారమిత పాఠశాల విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. స్థానిక పారమిత ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల అధినేత ఇ. ప్రసాదరావు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి మాట్లాడారు. నవంబర్ 23 నుండి 29 వరకు లక్నోలో వికసిత్ యువ వికసిత్ భారత్ నినాదంతో జంబూరి క్యాంపు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. కరీంనగర్ జిల్లా నుండి మొత్తం 18 మంది ఎంపిక కాగా అందులో పారమిత పాఠశాల నుండి 10 మంది విద్యార్థులు గైడ్ కెప్టెన్ రజిత ఆధ్వర్యంలో పాల్గొన్నారు. వారం రోజులపాటు జరిగిన మార్చ్ ఫాస్ట్, జానపద నృత్యాలు, బిపి ఎక్సర్ సైజ్, క్యాంప్ క్రాఫ్ట్, రంగవల్లి, డ్రాయింగ్, శారీరక సామర్థ్య పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోద రావు, వియుఎం ప్రసాద్, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజి, కవిత, సమన్వయ కర్త శ్రీనాథ్, విద్యార్థులు పి. శ్రీనిక, పి. శ్రీజై, ఆర్ దివిజ, పి. వర్షిక, కె. శ్రీహిత, ఎం. సాన్విక, కె. కీర్తి చైతన్య, ఎం. తనుశ్రీ, సిహెచ్ సమర్ధ్, కె. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## సంకల్పం ముందు అంగవైకల్యం అడ్డు రాదు



**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్ నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ వేడుకల్లో భాగంగా గోదావరిఖని మనో చైతన్య సంస్థ, పరిసర గ్రామాలు, పాఠశాలల నుండి హాజరైన దివ్యాంగులకు మ్యూజికల్ చైర్, త్రో బాల్ మొదలగు ఆటల పోటీలను నిర్వహించడంజరిగింది. ఇట్టి కార్యక్రమానికి రామగుండం 3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ సంకల్పం ముందు అంగవైకల్యం అడ్డు రాదని భగవంతుడు సృష్టించిన ప్రపంచంలో అందరు సమానమని, దివ్యాంగులను చిన్నచూపు చూడకూడదని అన్నారు. వివిధ క్రీడల్లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అలాగే వేడుకల్లో పాల్గొన్న దివ్యాంగులందరికి కూడా జ్ఞాపికలను అందజేశారు.ఆ తరువాత ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమం లో భాగంగా దివ్యాంగులందరికి భోజన వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, ఏ.రామారావు, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, సీనియర్ పిఓ పి.రాజేశం, మనో చైతన్య సంస్థ ఇంచార్జ్ కృష్ణ కుమార్, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండలంలోని కేషనపల్లి గ్రామానికి చెందిన శేరు విజయ ఇటివలే మరణించగా వారి కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మండల నాయకులతో కలిసి పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంటా సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు కుమార్‌తో పాటు తదితరులున్నా రు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన.. విజయోత్సవలను నిలిపివేయాలి



**ప్రజాపక్షం/కరీంనగర్:** ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న విజయోత్సవ సభలను వెంటనే నిలిపివేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ను చొప్పదండి మాజీ ఎంఎల్ఏ సుంకే రవిశంకర్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఒక హోటల్ లో ఏర్పాటురాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి రాజ్యాంగాన్ని, ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తూ విజయోత్సవ సభలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికలు జరుగుతుంటే విజయోత్సవ సభలు పెట్టడం ఏంటని నిలదీశారు. హుస్నాబాద్ లో జరిగిన విజయోత్సవ సభకు గ్రామీణ ప్రాంతాల నుండి ప్రజలను, స్కూల్ పిల్లలను తరలించడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా సభలు నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ సభలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను నెరవేర్చి సభలు నిర్వహించుకోవాలని సూచించారు. ఇప్పటికైనా ఎన్నికల కమిషన్ స్పందించి సభలను నిలిపివేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఫ్యాక్స్ చైర్మన్ తిరుమల్ రావు, గట్టుబుత్కూరు మాజీ సర్పంచ్ విజేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, నాయకులు శ్రీనివాస్, నవీన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ లో సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థినిలు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీలలో ఐపిఎస్ పాఠశాల విద్యార్థినిలు ప్రతిభ చాటారు. నవంబర్ 28 నుండి 30 తేదీలలో హైదరాబాద్ లోని మొయినాబాద్ ఫైర్ ఫ్యాక్స్ స్పోర్ట్స్,డిసార్ట్లో జరిగిన 12 వ తెలంగాణ రాష్ట్రస్థాయి టెన్నిస్ ఇంటర్ డిస్టిక్ క్రీడల్లో పెద్దపల్లి నుంచి ప్రాతినిధ్యం వహించిన సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఉమెన్స్ విభాగంలో ఈ వర్షిత,సిహెచ్ ఖుషి,శ్రీ చందన, హరిణి, కావ్య అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి లో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణప్రియ, అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో ఆసక్తి చూపి మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో రాణించాలని, క్రీడల వల్ల శరీ రానికి కావలసిన వ్యాయామం వల్ల ఆరోగ్యం దృఢంగా ఏర్పడతాయని, ర్పడతాయని టెన్నిస్ ఆడటం వల్ల మైండ్ చురుకుగా పనిచేయడం, ఏకాగ్రత పెరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, మమత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## శాతవాహనలో మెగా ఆరోగ్య శిబిరం

### 450 మంది విద్యార్థినులకు పరీక్షలు



**ప్రజాపక్షం/కరీంనగర్:** శాతవాహన విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని అన్యోన్య బాలికల వసతి గృహంలో రెనే హాస్పిటల్, రజిని ఫెర్టిలిటీ సెంటర్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా ఆరోగ్య శిబిరాన్ని ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే చదువుపై శ్రద్ధ పెట్టగలరని, తద్వారా మంచి మార్కులు సాధించి ఉన్నత ఉద్యోగాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్యమే మహాభాగ్యం అనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. విద్యార్థినులు సమతుల్యమైన ఆహారం తీసుకోకపోవడం వల్ల అనారోగ్యం పాలవుతున్నారని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. వసతి గృహంలో సౌకర్యాల కల్పనకు తాను అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్ వసతి గృహంలో చికిత్స గదిని ప్రారంభించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని మూడు నెలలకు ఒకసారి ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని, ఆహారంలో పళ్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ శిబిరంలో 450 మంది విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సు స్మిత, పవన్ ప్రసాద్, సోనాలిక, శ్రీవాణి, విశ్వవిద్యాల య ఓఎస్డి టు విసి డాక్టర్ హరికాంత్, డాక్టర్ సరసిజ, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాకాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సూరేపల్లి సుజాత, చీఫ్ వార్డెన్ డాక్టర్ నజిముద్దీన్ మునావర్, వార్డెన్లు డాక్టర్ కిరణ్, డాక్టర్ కృష్ణకుమార్, సావిత్రి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన కొణిజెటి రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజా తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తో పాటు రోడ్లు భవనాల రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా ,విద్యుత్ శాఖ మంత్రిగా హోమ్ మినిస్టర్, వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని , అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని,మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి సురేష్ , ఇతర జిల్లా అధికారులు, కలెక్టరెట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల భద్రతపై కేజిబివిలో భరోసా టీం చైతన్యం



**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో భరోసా టీం గురువారం విద్యార్థులకు లైంగిక వేధింపులు, బాలికల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించింది. అపరిచితుల ప్రవర్తన, అనుమానాస్పద ఘటనలు గమనించినప్పుడు వెంటనే సమాచారమివ్వాలంటూ టీం సభ్యులు సూచించారు.విద్యార్థులు ధైర్యంగా ముందుకు రావాలని, చట్టం తమకు అండగా నిలుస్తుందని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు షాహిదా సుల్తానా, భరోసా సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థిక స్వాలంభన సాధించాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ రూరల్ మేనేజర్ సాదినేని కవిరాజు అన్నారు. గురువారం మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీలో అమ్మ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉష శిలాయి స్కూల్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని, మహిళలు మరొకరిపై ఆధారపడకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ సందర్భంగా 30 మంది మహిళలకు కుట్టు శిక్షణ ధ్రువీకరణ పత్రాలు ట్రైనింగ్ మెటీరియల్, బోర్డులు అందజేశారు. ఈ కార్యక్రమానికి అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కుమార్ అధ్యక్షత వహించగా కుట్టు శిక్షకురాలు అజ్మీరా షారోన్, అంకరి పద్మజా తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఓడేడులో బైక్ దొంగతనం కలకలం

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో బైక్ దొంగతనం ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓడేడుగ్రామానికి చెందిన ఎర్రబెల్లి మల్హాల్‌రావు ఇంటి ముందు నిలిపి ఉంచిన AP15 BH 6643 నెంబర్ ద్విచక్ర వాహనం ఉదయం రెండు గంటల సమయంలో అదృశ్యమయ్యింది. ఉదయం బైక్ కనిపించకపోవడంతో అనుమానం వచ్చిన యజమాని ఎంత వెతికినా ఎక్కడా కనపడకుండా ఉండటంతో పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం.

# మంథని ప్రధాన చౌరస్తాలో ఆవులు విచ్చలవిడిగా సంచారం

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా మంథని ప్రధాన చౌరస్తాలో రోడ్లపై ఆవులు విచ్చల విడిగా సంచరిస్తూ వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.గురువారం సాయంత్రం ఆవులు మందల కొద్దీ తిరుగుతూ బైక్ పై వెళ్తున్న మంథని మున్సిపాలిటీలోనే విధులు నిర్వహిస్తున్న కార్మికుడు అతడి కొడుకును ఆవులు వాటి పై అవి దాడి చేసుకుంటూ బైక్ పై వెళ్తున్న వారిని గుద్దడంతో అదుపు తప్పి అకస్మాత్తుగా కింద పడిపోవడంతో వారికి గాయాలయ్యాయి.రోడ్లపై ఆవులు తిరగరాదని కొద్దిరోజుల క్రితం కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.కానీ మంథని మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది కలెక్టర్ ఆదేశాలను సైతం పట్టించుకోవడం లేదనే భావన ప్రజల నుండి వినిపిస్తోంది.మున్సిపాలిటీ యంత్రాంగం నామమాత్రంగా రోడ్లపై పశువులు తిరిగినచో పదివేల జరిమానా,బంజారా దొడ్డిలో వేస్తామన్న మున్సిపాలిటీ అధికారుల చర్యలను ఆవుల యజమానులు పట్టించుకోకుండా ఇష్ట రీతిగా వ్యవహరిస్తున్నారు.మున్సిపాలిటీ అధికారులు ఇంతవరకు ఎవరికి జరిమానలు విధించలేదు అన్నారు.



## ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా మండల కేంద్రం చెందిన సోమ అశ్విన్ కుమార్ గుప్తా గురువారం ఏకగ్రీవంగా నియామకమయ్యారు. గురువారం స్థానిక వాసవి కన్యాక పరమేశ్వరి ఆలయంలో మండల ఆర్యవైశ్య సంఘం సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షుడుగా అశ్విన్ గుప్తాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. తన నియామకానికి సహకరించిన మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు శివ రామ కిషన్, లక్ష్మీ నారాయణ అక్షింతల లక్ష్మీ నారాయణ, నూనె శ్రీనివాస్, శ్రీనివాస్ సంగం శ్రీనివాస్, మైలారపు నరేష్, సంఘ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ముగిసిన దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాలు

**ప్రజాపక్షం/ముత్తారం :** మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించిన ఈ ఉత్సవాల్లో వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. ఆలయ అర్చకులు కొల్లారపు వెంకటరాజం, దత్తులు ఉదయం స్వామివారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఘనంగా పూజలు చేశారు. వేలాది సంఖ్యలో భక్తులు ఆలయంకు తరలి రావడంతో పండుగ వాతావరణ నెలకొంది. చివరి రోజున అన్నదాన కార్యక్రమాన్ని లోకే మనోహర్, శరత్, మంథని రాహుల్ ఏర్పాటు చేశారు. *శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో పుష్పాభిషేకం* : శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని మహా పుష్పాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు సాయిబాబాను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామడుగు సాయి శ్రీనివాస్, ఆలయ నిర్వాహకులు మహావాది జలజ సత్యనారాయణ, పనకంటి మురళీధర్, లోకి మనోహర్, మారుపాక సత్యనారాయణ, తల్లం శ్రీనివాస్ తో పాటు భక్తులు పాల్గొన్నారు.

## కోర్టు స్థల వివాదం చుట్టూ రాజకీయ కుట్ర

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** పెద్దపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్‌ను తొలగిస్తూ కొందరు కార్యవర్గ సభ్యులు,ప్రధాన కార్యదర్శి కలిసి చేపట్టిన అవిశ్వాస తీర్మానం మరియు సస్పెన్షన్ ప్రక్రియపై తీవ్ర దుమారం చెలరేగింది.ఇది పూర్తిగా అక్రమం అని,అసోసియేషన్ బైలాకు విరుద్ధమని అధ్యక్షుడు లకిడి భాస్కర్ స్పష్టం చేశారు. జిల్లా కోర్టు స్థల కేటాయింపు వివాదాన్ని అడ్డుపెట్టుకుని కొందరు సీనియర్ సభ్యులు తనపై రాజకీయ కుట్ర పన్నుతున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు.ఈ మేరకు గురువారం జిల్లా కోర్టు వద్ద సీనియర్ సభ్యులు దొంతి కిష్టయ్య,కోశాధికారి గౌరిశెట్టి సత్యనారాయణ,లైబ్రరీ సెక్రెటరీ పుట్ట రవితో కలిసి మీడియాతో మాట్లాడుతూ జిల్లా కోర్టు భవనం కోసం కన్నాల వద్ద స్థలం కేటాయింపును గతంలో వ్యతిరేకించామని, పెద్దపల్లిలో స్థలం దొరకకపోవడంతోనే ప్రభుత్వం రాఘవపూర్ వద్ద 10 ఎకరాలు కేటాయించిందని,ఇది 114 మంది సభ్యుల సంతకాలతో 2023 లోనే ఆమోదించబడిందని వివరించారు.ఈ వివాదం కారణంగా కోర్టు



భవనం కోసం మంజూరైన రూ.81 కోట్ల నిధులు వెనక్కి పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ అక్రమ చర్యకు పాల్పడిన వారిపై హైకోర్టులో లీగల్ చర్యలు తీసుకుంటానని,ఇప్పటికే బార్ కౌన్సిల్‌కు, డీజేకు ఫిర్యాదు చేశానని ప్రకటించారు.కొత్త కోర్టు కాంప్లెక్స్ కోసం రాఘవపూర్‌ను ఎంచుకున్న నిర్ణయం హైకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా తీసుకున్న మంచి నిర్ణయమని, ఈ తీర్మానంపై ప్రస్తుతానికి వ్యతిరేకిస్తున్న సభ్యులు కూడా గతంలో సంతకాలు చేశారని తెలిపారు. ఈ సమావేశంలో కొండ బత్తుల ఆంజనేయులు, ప్రసాద్ రావు, మల్లేశం, డివిఎస్ మూర్తి, అమీర్ శెట్టి కృష్ణ, రాజు కార్తీక్, రాజేందర్, రమేష్, కుంభం సంతోష్, భాస్కర్ కు మద్దతును ప్రకటించారు.

## రాష్ట్ర గిరిజన విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** తెలంగాణ రాష్ట్ర గిరిజన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా సర్వసభ్య సమావేశం గురువారం జగిత్యాల జిల్లా అధ్యక్షులు బి.జవహర్ లాల్ నాయక్ అధ్యక్షతన తెలంగాణ పవర్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో నిర్వహించారు. ఇట్టి సమావేశంలో కంపెనీ అధ్యక్షులు మరియు ఎస్టీ లైసెనింగ్ ఆఫీసర్ అయిన శ్రీ హర్జీ నాయక్, గిరిజన విద్యుత్ ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే జగిత్యాల, మెట్ పల్లి డివిజన్ ఇంజనీర్లతో గిరిజన విద్యుత్ ఉద్యోగుల ప్రమోషన్ల పై ఆరా తీశారు. ఆర్.ఆఫ్.ఆర్ (రూల్ ఆఫ్ రిజర్వేషన్) సక్రమంగా గిరిజన విద్యుత్ ఉద్యోగులకు ఇవ్వాలని సూచించారు. అలాగే గిరిజన విద్యుత్ ఉద్యోగులకు బదిలీలలో పోకల్ పాయింట్



వర్తించేలా చూడాలని కోరారు. ఈ సమావేశానికి కంపెనీ అధ్యక్షులు మరియు ఎస్టీ లైజనింగ్ ఆఫీసర్ వరంగల్ జాటోత్ హర్జీ నాయక్, కంపెనీ కార్యదర్శి అజ్మీర శ్రీరామ్ నాయక్, కంపెనీ ఉపాధ్యక్షులు బానోత్ రవి నాయక్, తారాచంద్ నాయక్, కంపెనీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.సీతారాం నాయక్, జిల్లా కార్యదర్శి బి.సుందర్ నాయక్, జగిత్యాల జిల్లా గిరిజన విద్యుత్ ఉద్యోగులందరు పాల్గొన్నారు.

## అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తా ఆదరించండి



**ప్రజాపక్షం/ముత్తారం :** నిరుపేద కుటుంబానికి చెందిన తమను సర్పంచ్ గా ఆదరించి గెలిపిస్తే అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి దాసరి కవిత చంద్రమౌళి గౌడ్ అన్నారు. గురువారంముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలోని పలు వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కవిత చంద్రమౌళి గౌడ్ తమ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు.గ్రామంలోని ప్రధాన వీధులు ప్రచారం నిర్వహించిన దాసరి కవిత చంద్రమౌళి గౌడ్ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రచారంలో మాట్లాడిన కవిత, "ఓడేడు గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించడం నా ముఖ్య ఉద్దేశ్యం. మహిళా సాధికారత, తాగునీటి సమస్యలు, రహదారి అభివృద్ధి, పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే పథకాల లబ్ధిఇవన్నీ గ్రామంలో మరింత మెరుగయ్యేలా చర్యలు తీసుకుంటాను" అని పేర్కొన్నారు.కాంగ్రెస్ స్థానిక నాయకులు, యువత,మహిళలు కవిత చంద్రమౌళి లకి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. గ్రామాభివృద్ధిలో వారి సేవా భావం ప్రజలను ఆకట్టుకుంటుందన్నారు.తన ప్రచారంలో భాగంగా దాసరి కవిత ప్రజలతో నేరుగా మట్లాడుతూ సమస్యలను నమోదు చేసి ఎన్నికల తరువాత వాటిని పరిష్కరిస్తానని మాటిచ్చాడు.గ్రామంలో ఎన్నికల వేడిక్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో కవిత ప్రచారం స్థానిక రాజకీయాల్లో కొత్త ఉత్సాహం తీసుకొచ్చింది. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లంచాన్ని తీసుకోను.. సర్పంచ్ అభ్యర్థి పెంజర్లదేవయ్య

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** సర్పంచ్ బరిలో ఉంటున్న రాచర్లగొల్లపల్లి స్వతంత్ర్య అభ్యర్థి పెంజర్ల దేవయ్య గట్టిపోటినే ఇస్తున్నారు. ఎవ్వరికి తలొగ్గేది ఉండదని ఒక్కరూపాయి కూడా ఇంటిపర్మిషన్లకు లంచం తీసుకోనని ఆన్లైన్‌లోనే చెల్లించవచ్చునని అన్నారు. ప్రజల ఆశీర్వాదం తనకు గొల్లపల్లి ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని దీమావ్యక్తం చేస్తు ప్రజాపక్షంతో మాట్లాడారు.అడ్డగోలుగా హామీలు ఇవ్వనని సర్పంచ్ విధులు తూచ తప్పకుండా పాటిస్తానని గతంలో కూడా ఉపసర్పంచ్ గా చేసిన అనుభవం తనకుందన్నారు. తాను చేతల మనిషినని ప్రతిఒక్కరికి తెలుసునని అన్నారు. అన్యాయాన్ని మట్టికరిపిస్తామని, అవినీతి చేస్తే అప్పటికప్పుడే రాజీనామకు సిద్ధపడతానని చెప్పారు. మురుగునీటి కాల్వలు,పారిశుధ్యం, కోతులబెడద, వీధిదీపాలు, గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను సర్పంచ్‌గా గెలిపిస్తే గొల్లపల్లి గ్రామానికి నిర్విరామంగా పనిచేస్తామన్నారు. అకుంటిత దీక్ష, స్వయంకృషితో ఇప్పటివరకు పైకెదిగిన వ్యక్తినని తప్పకుండా గొల్లపల్లి ప్రజలు దీవిస్తారనే దీమా తనకుందన్నారు. ఇప్పుడు అదే అనుభవంతో ప్రజలు తమను గెలిపించి గ్రామ అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఓటర్లకు పెంజర్లదేవయ్య వెన్నంటే ఉంటానని సూచిస్తున్నారు. సర్పంచు అభ్యర్థులు గెలుపుపై ఎవరిదీమా వారే ప్రకటించుకోవడం కొసమెరుపుగా మారి ఎన్నికలు రసవత్తరంగా జరుగనున్నాయి.

## ట్రాక్టర్ కేజివీల్ ఊడిపడి వ్యక్తిమృతి

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గడ్డంజితెందర్ (30)ట్రాక్టర్ నడుపుతుండగా కేజివీల్ ఊడిపడటంతో బోల్తాపడి దుర్మరణం చెందాడు.స్థానికులు,పోలీసులుతెలిపిన వివరాల ప్రకారం సందవేణిశ్రీనివాస్‌కు చెందిన ట్రాక్టర్ జితెందర్ అనేవ్యక్తి నడుపుతుండగా ప్రమాదవశాత్తు బోల్తాపడగా అక్కడికక్కడే శ్వాసను విడిచాడు.మృతునికి బార్య,కుమారుడు ఉన్నారు.జితెందర్ మరణంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. సంఘటన స్థలాన్ని ఎల్లారెడ్డిపేట రాహుల్‌రెడ్డి వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఆదర్శ విద్యార్థిని

**ప్రజాపక్షం/ధర్మపురి :** రాష్ట్ర స్థాయి అండర్ 19 ఖోఖో పోటీలకు జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం మగ్గిడి ఆదర్శ కళాశాల విద్యార్థిని ఈర్ల శ్రీజ ఎంపికయ్యింది.ఈ నెల 6,7 తేదీలలో హైదరాబాద్ లో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు శ్రీజ ప్రాతినిధ్యం వహించనుంది.రాష్ట్ర పోటీలకు వెళ్తున్న విద్యార్థిని శ్రీజను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ పద్మ,వైస్ ప్రిన్సిపాల్ మహేష్, ఫిజికల్ డైరెక్టర్ తమ్మిడి రాజేందర్, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## సంఘ అభివృద్ధికి సహకరిస్తా ఆశీర్వదించండి

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పుంద్ర లక్ష్మి రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం యాదవ సంఘ సభ్యులను కలిసి ఓట్లను అభ్యర్థించి సంఘ అభివృద్ధికి తోడ్పాటు నందిస్తానన్నారు. అలాగే పలు వార్డుల్లో ఇంటింటా ప్రచారం చేపట్టి ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పనిచేసి తీరుతానని తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈయన వెంట మల్లారెడ్డి, శ్రీనివాస్, క్యాతం సురేష్, తదితరులున్నారు

## అందుబాటులో ఉంటా మల్లాపూర్ అభివృద్ధి చేసి చూపిస్తా

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** గత కొన్నేళ్లుగా గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తున్నానని, సర్పంచ్ గా అవకాశమిచ్చి గెలిపించాలని మరింతగా అభివృద్ధి చేసి చూపిస్తానని బిజెపి సర్పంచ్ అభ్యర్థి గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం గ్రామంలో పలు వార్డుల్లో ప్రచారం చేపట్టి గ్రామాభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని, అధికారం లేకున్నా ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవ చేస్తూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నానని ప్రజలంతా ఆశీర్వదించి మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వస్తున్న తనను గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో మద్దతుదారులు పలు కాలనీవాసులు ఉన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

## రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

**ప్రజాపక్షం/నిర్మల్ :** గ్రామపంచాయతీ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లు,అధికారులతో వీడియో కన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో భాగంగా ఆమె మాట్లాడుతూ,గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.ఉపసర్పంచ ఎన్నికల ఎన్నిక పారదర్శంగా జరపాలన్నారు.ఇప్పటివరకు పూర్తి చేసిన నామినేషన్ల ప్రక్రియ,ఏకగ్రీవమైన సర్పంచ్,వార్డు సభ్యుల వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఎన్నికలకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు.ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు అందరికి శిక్షణను పూర్తి చేయాలని చెప్పారు.ఎన్నికల విధులు నిర్వహించే అధికారులందరూ పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ వీడియో కన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు.400 సర్పంచ్ స్థానాలకు గాను 62 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా 474 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమైనట్లు వివరించారు.జిల్లాలో నామినేషన్ ప్రక్రియకు ఎటువంటి ఇబ్బందులు కలుగలేదని పేర్కొన్నారు.అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ,ఆర్వో స్టేజ్ 2 జోనల్ అధికారులు వెంటనే పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రోడ్డు మార్గాలను పరిశీలించాలని వివరించారు.నిర్దేశించిన జాబితా ప్రకారం పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయో లేదో చూడాలని చెప్పారు.సిబ్బంది,ఎన్నికల సామాగ్రి తరలింపునకు అనవైన వాహనాలను వెంటనే సమకూర్చాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంక్షేమ శాఖకు సంబంధించి,అంతర్జాతీయ మహిళా హింస వ్యతిరేక వారోత్సవాల గోడ ప్రజలను కలెక్టర్,అధికారులు కలిసి ఆవిష్కరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,ఏఎస్పీ ఉపేంద్రా రెడ్డి,డిపిఓ శ్రీనివాస్,జెడ్పీ సీఈవో శంకర్,డీఈవో భోజన్న,డీఆర్డివో విజయలక్ష్మి ,ఇతర అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎంపీటీసీ,సర్పంచ్ అభ్యర్థి భర్త బండారి రవీందర్ ఆత్మహత్య

## నిస్వార్థ రాజకీయ నాయకుడిగా పేరున్న బండారి రవీందర్

**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ మండలంలోని ఎర్వచింతల్ గ్రామంలో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు సర్పంచ్ అభ్యర్థి,మాజీ ఎంపీటీసీ బండారి పుష్ప భర్త బండారి రవీందర్ ఆత్మహత్య ఘటనతో గ్రామంలో విషాదం నెలకొంది.మండలంలో సుపరిచితుడు,నిష్కల్మషమైన రాజకీయ నాయకుడిగా పేరున వ్యక్తి ఆత్మహత్య ఘటన గ్రామంతో పాటు మండలంలో తీవ్ర కలకలం సృష్టించింది.ఖానాపూర్ ఎస్సై,మృతుడి కుటుంబీకులు,స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఎర్వచింతల గ్రామానికి చెందిన బండారి రవీందర్(54) గురువారం తెల్లావారుజామున ఇంటిపక్కన కొట్టంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.అయితే బండారి పుష్ప రవీందర్ లు గతంలో బీర్నంది ఎంపీటీసీ గా పనిచేశారు.అయితే ఇటీవల స్థానిక ఎన్నికల్లో ఎర్వచింతల్ గ్రామంలో సర్పంచ్ స్థానానికి బీసీ (వుమన్) రిజర్వేషన్ దాఖలు చేశారు.గుర్తు కేటాయింపు అనంతరం ప్రచారంలో దూసుకెళ్ళాలని కుటుంబీకులు భావిస్తున్న గురువారం తెల్లారుజామున బండారి రవీందర్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బోరున విలపిస్తున్నారు.అతడిని ఎన్నికల్లో నుంచి తప్పుకోవాలని బెదిరింపులు వచ్చినట్లు అనుమానం,బిఆర్ఎస్ నాయకుడు బండారి రవీందర్ ఆత్మహత్య ఘటనపై బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మండల బిఆర్ఎస్ నాయకులు రాజగంగన్న,గౌరీకర్ రాజు,సక్కారం శ్రీనివాస్ లు పోలీస్ స్టేషన్‌లో సీఐ అజయ్‌కుమార్ కు పిటిషన్ ఇచ్చారు .రాజకీయ ప్రయోజనాల కోసమే బండారి రవీందర్ ను బెదిరింపులు,ఒత్తిడులకు గురి చేసి ఆత్మహత్యకు ప్రేరేపించారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.పోలీసులు పూర్తిస్థాయిలో నిజనిజాలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు .ఆయన భౌతికకాయానికి జిల్లా బీజేపీ అధ్యక్షుడు రితేష్ రాథోడ్,బిఆర్ఎస్ ఖానాపూర్ ఇన్చార్జి భూక్యా జన్సన్ నాయక్ లు సందర్శించి నివాళులర్పించి అం త్యక్రియల్లో పా పా మోశారు.కుటుంబానికి అండగా ఉంటామన్నారు.మృతుని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్ గైక్వాడ్ పేర్కొన్నారు.



# రసవత్తరంగా పల్లె రాజకీయం



## సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరు...

## వేరైటీ హామీలతో ఓటర్ల ప్రసన్నం

## ఎడపల్లి మండలంలో బహుముఖ పోటీ..

**ప్రజాపక్షం/ఎడపల్లి:** పల్లెల్లో ఎన్నికల వాతావరణం ఫిక్స్‌కు చేరుకుంది. సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేయాలనుకునే ఆశావాహులు తమ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గ్రామగ్రామాన ఓటర్లను కలుస్తూ, తమదైన శైలిలో మద్దతు కూడగట్టుకుంటూ ఎన్నికల రణరంగంలో దూసుకెళ్తున్నారు. ఒక్క ఛాన్స్ ఒకే ఒక ఛాన్స్ ఇవ్వండి అభ్యర్థులు ఓటర్లను వేడుకుంటున్నారు.

### వేరైటీ హామీలే అస్త్రాలు..

ఎడపల్లి మండలంలో నామినేషన్ల పర్వం పూర్తికావడంతో పలు గ్రామాల్లో బహుముఖ పోటీ అనివార్యమైంది. అభ్యర్థులు తమ ప్రత్యర్థుల కంటే భిన్నంగా కనిపించేందుకు వేరైటీ హామీలను తమ మెనిఫెస్టోలో పెట్టి ప్రజలను ఆకర్షిస్తున్నారు. ఒక అభ్యర్థి ఎన్నికల్లో గెలిస్తే, గ్రామంలో ఏ ఇంట్లోనైనా ఆడపిల్ల పుడితే ఆ కుటుంబానికి రూ. ఐదు వేల ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటించారు. అలాగే ఎవరైనా అకాల మరణం చెందితే వారి అంత్యక్రియల కోసం రూ. ఐదు వేల ఆర్థిక సహాయం అందిస్తామని హామీనిచ్చారు. వీటితో పాటు ఓపెన్ జిమ్ ఏర్పాటు వంటి హామీలను కూడా మెనిఫెస్టోలో చేర్చి యువతను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇలా ఒక్కొక్కరూ తమదైన రీతిలో వినూత్న హామీలతో ప్రచారంలో ముందడుగా వేస్తున్నారు.

### సామాజిక మాధ్యమాల్లో సవాళ్లు...

యువ అభ్యర్థులు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. దేనికైనా సిద్ధం అంటూ సామాజిక మాధ్యమాల వేదికగా తమ ప్రత్యర్థులకు సవాళ్లు విసురుతున్నారు. తాము సర్పంచిగా లేదా వార్డు సభ్యుడిగా పోటీ చేయనున్నట్లు పరిచయం చేసుకుంటూ, గ్రామంలో తమ బలాబలాలను రిజర్వేషన్ల వారిగా అంచనా వేసుకొని వ్యూహాలు రచిస్తున్నారు.

### రహస్య చర్చలు గంప గుత్త ఓట్ల బేరాలు

మరికొంతమంది అభ్యర్థులు కుల, మహిళా, యువజన సంఘాల ఓట్లను గంప గుత్తగా రాబట్టేందుకు బేరసారాలు మొదలు పెట్టారు. సీక్రెట్ మీటింగ్స్ ఏర్పాటు చేసి, ఓట్లన్నీ మాకే వేయండి.. మీకు కావాల్సినవన్నీ చేస్తాం అంటూ హామీలు గుప్పిస్తున్నారు.

### తగ్గిన ఎన్నికల ఖర్చు...

గతంలో పోలిస్తే ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల్లో ఖర్చు గణనీయంగా తగ్గే సూచనలు కన్పిస్తున్నాయి. గుర్తుల కేటాయింపు, ఎన్నికల మధ్య కేవలం ఏడు రోజుల గడువు ఉండటంతో అభ్యర్థులు ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయకుండా ప్రచారాలు కొనసాగిస్తున్నారు. మేజర్ గ్రామ పంచాయతీల్లోనూ ఖర్చు రూ. 10లక్షలు దాటే సూచనలు కనిపించడం లేదని పలువురు చెబుతున్నారు. అయితే కొందరు అభ్యర్థులు సర్పంచ్ పదవిని స్టేటల్ సింబల్‌గా భావిస్తుండటంతో ఖర్చుకు వెనకాడకుండా ప్రచారాన్ని పోటాపోటీగా కొనసాగిస్తున్నారు. మొత్తంగా ఈ ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు ఇంకెలాంటి వినూత్న హామీలను ప్రకటిస్తారో అని గ్రామ ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.

# నామినేషన్ల పర్వం

## ఇలా ఉంది

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని 22 గ్రామ పంచాయతీలకు నిన్న 31 నామినేషన్లు రాగా, 208 వార్డులకు 98 నామినేషన్లు వచ్చాయని అధికారులు తెలిపారు. గురువారం సర్పంచ్‌లకు 34, వార్డు మెంబర్లకు 217 నామినేషన్లు వచ్చాయని ఎండివో తెలిపారు.

# మండల స్థాయి విజేతలకు అభినందించిన ప్రిన్సిపాల్

**ప్రజాపక్షం/బాల్కొండ :** విద్యార్థులు ఆంగ్ల భాషలో ప్రావీణ్యాన్ని సంపాదిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్ అన్నారు. మండల స్థాయి ఆంగ్ల భాషా ఒలంపియాడ్ టెస్ట్, ఉపన్యాస పోటీల్లో వివిధ విభాగాలలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్న విద్యార్థులుఅంజలి, మానస్విక, కష్వి, రశ్మితలకు సర్టిఫికెట్లు అందించి అభినందించారు. వీరు జిల్లా స్థాయిలో అర్హత పొందినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో జిల్లా, రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆశించారు. విద్యార్థులకు గైడ్ టీచర్గా ఉన్న ఆంగ్ల ఉపాధ్యాయుని శ్రీనివాస్‌రాజును అభినందించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ గణేష్, ఆంగ్ల ఉపాధ్యాయులు దత్తు, గణేష్‌కుమార్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మల్లారంలో దత్తజయంతి ఉత్సవాలు



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని మల్లారం గ్రామంలోని దత్త మందిరంలో దత్త జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఉదయం నుంచే చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి పూజలు చేశారు. ఆలయ నిర్వాహక కమిటి పూజారులతో పూజా కార్యక్రమాలు చేయించి అన్ని సౌకర్యాలు కల్పించారు.

# సర్పంచ్‌గా గెలిపిస్తే

# ఆడపిల్ల పెళ్ళికి కట్నం పెడతా

## అప్పుడు హామీలు గుప్పిస్తున్న మిత్రులు

**ప్రజాపక్షం / నందిపేట్ :** రాజకీయ నాయకులే హామీలు గుప్పిస్తున్నారనుకునే వారిని మించి సర్పంచ్‌కు పోటీ చేసేవారు సైతం మించి పోయారు. తనను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామంలో మురికి కాలువలు కట్టిస్తా, రోడ్లు వేయిస్తా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానంటూ హామీలు ఇస్తున్నారు. ఇన్నాళ్ళు ఒక్క పనిచేయించని నాయకులు ఇప్పుడు ఎక్కడినుంచి వచ్చారు అంటు నందిపేట్ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఏకంగా ఒక్క వార్డు మెంబర్ నా వార్డులో ఆడపిల్ల పెళ్ళి చేసుకుంటే రూ. 2116 కట్నంగా పెడతా, కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ స్కీం నా స్వంత ఖర్చులతో చేయిస్తా అంటు హామీలు గుప్పిస్తున్నారు. ముఖ్యమంత్రి సహాయనిది చేయిస్తా, వీది లైట్లు ప్రతిరోజు పదిరోజులకు డ్రైనేజీ వ్యవస్త సిబ్బందితో చేయిస్తా, పుట్టిన, ఆధార్ కార్డు స్వంత ఖర్చులతో చేయిస్తానంటు ప్రజలను నమ్మిస్తున్నారు. ఈ పనులు అధికారులు చేయడం లేదా వారికే తెలియాలి. ఇలా హామీలు ఇస్తే గ్రామ ప్రజలు నమ్ముతారా ఇది ప్రజాస్వామ్యమా వారికే తెలియాలి. గ్రామ ప్రజలు ఎవరిని నమ్మాలో తెలియడం లేదు. ఎన్నికల వరకు వేచి చూస్తే గ్రామం ఎంతో అభివృద్ధి సాధిస్తుంది వేచి చూద్దాం.

# సర్పంచ్ పోటీదారులు

# పైసల కోసం పాకులాట



**ప్రజాపక్షం / నందిపేట్ :** జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో ఖర్చులకు అభ్యర్థులు పైసల కోసం పాకులాట మొదలైంది. నామినేషన్ వేసిన రోజు నుంచి ఓటర్లను ఆకట్టుకోవడానికి రాత్రులలో మద్దతుదారులకు మద్యం సరఫరా చేసి నా గ్రూప్‌లో ఇంత మంది ఉన్నారని చాటుకోవడానికి పోటీపుడుతున్నారు. వీటికి డబ్బు కావాలి. ప్రతి సర్పంచ్ అభ్యర్థి ప్లాట్లు, పొలం తనకా పెట్టి డబ్బులు తెస్తున్నారు. కనీసం 20 లక్షలు సమకూర్చుకుంటున్నారు. మళ్లీ సంపాదించుకోవచ్చులే అంటు అప్పులు చేస్తున్నారు. పోలింగ్‌కు రెండు రోజుల నుంచి మేకలు, కోడికూర పంచడం, డబ్బులు వెదజల్లడం చేయడానికి సిద్దంగా ఉన్నారు. ఎమ్మెల్యే ఓట్లకు పంచారు. మనం తక్కువనా దేనికైనా ముందుంటాం అంటు ప్రచారం. దీనిలోపేద సర్పంచ్, వార్డు మెంబర్ల పరిస్తితి ఘోరంగా ఉంది. ఐదు సంవత్సరాలలో పోగొట్టుకొంది సంపాదించలేమా, అధికారంలో ఏ పార్టీ ఉన్నా అధికారులు మంచిగా ఉంటే చాలు. అనుకున్న పని చేయవచ్చు అంటు గ్రూపు ముచ్చట్లు సాగుతున్నాయి. డబ్బులకంటే దర్పం ముఖ్యం అంటు పోటీదారులు ముచ్చటించుకుంటున్నారు. చూడాలి.

# అధికారి నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణం

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** శ్రీరాంపూర్ లోని ఆర్కె 7 గనిలో రక్షణ అధికారి నిర్లక్ష్యం వల్లనే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కె బాజీ సైదా ఆరోపించారు. గురువారం గనిని సందర్శించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్న సందర్భంగా వారు మాట్లాడారు. బుధవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో ఎస్డిఎల్ బండి కేబుల్ తాకి శ్రీనివాస్ అనే కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. ఒకే లెవెల్లో రెండు ఎస్డిఎల్ యంత్రాలు నడపడం వల్లే ప్రమాదం జరిగిందని, అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని విమర్శించారు. పై అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కంపెనీ అవసరాల నిమిత్తం అండర్ గ్రౌండ్ లో పనిచేసే కార్మికులను సర్ఫేస్ విధులలో వినియోగిస్తూ, అండర్ గ్రౌండ్ అలవెన్సులు రికవరీ పెట్టడం సరికాదని, వెంటనే దీనిని ఆపాలని కోరారు. లేనిపక్షంలో యాజమాన్యంపై ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కొట్టే కిషన్ రావు, సెక్రటరీ సంపత్, ఫిట్ సెక్రెటరీ మారేపల్లి సారయ్య, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సదానందం, నాయకులు శంకర్, యాదగిరి, రమేష్ పాల్గొన్నారు.



## నిర్మల్ లో డి.ఇడ్ పరీక్షల పరిశీలన-9మంది గైర్హాజరు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కస్బా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డి.ఇడ్.ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి.పరీక్షల్లో భాగంగా నాలుగవ రోజైన గురువారం రోజు మొత్తం 97 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా,88 మంది మాత్రమే హాజరయ్యారని మిగిలిన 9 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని నిర్వాహకులు తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాన్ని నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న,ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ముడారపు పరమేశ్వర్ సందర్శిచారు.వారు పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించి,విద్యార్థులకు కల్పించిన వసతులను ఆరా తీశారు.పరీక్షల్లో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టామని,ఇందులో భాగంగా ప్రత్యేకంగా సిట్టింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేశామని అధికారులు వెల్లడించారు.అలాగే,విద్యార్థుల ఆరోగ్య భద్రత దృష్ట్యా పరీక్షా కేంద్రం వద్ద వైద్య సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచినట్లు వారు పేర్కొన్నారు.

## జీరో పెండింగ్ లక్ష్యంతో సిఎంపిఎఫ్ సేవలు

**ప్రజాపక్షం / మందమర్రి :** ఉద్యోగులకు జాప్యం లేకుండా పారదర్శకంగా సిఎంపిఎఫ్ సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రీజినల్ కమిషనర్ కె. గోవర్ధన్ తెలిపారు. గురువారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జిఎం ఎన్ రాధాకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సిఎంపిఎఫ్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎంపిఎఫ్, పెన్షన్ లావాదేవీలు మొత్తం సికేర్స్ పోర్టల్ ద్వారా పూర్తిస్థాయి డిజిటల్ విధానంలో జరుగుతున్నాయని వెల్లడించారు. పెన్షన్ క్లెయిమ్ లను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రయాస్ అనే నూతన పద్ధతిని అమల్లోకి తెచ్చామని అన్నారు. బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాలతో జీరో పెండింగ్ లక్ష్యాన్ని సాధించే దిశగా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సేవలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. అనంతరం జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రయాస్ అమలుతో సమస్యలు తగ్గి సేవలు వేగవంతం అయ్యాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం జివిఎల్ ప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, సిఎంపిఎఫ్ సిబ్బంది, సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.




## కిడ్నాపర్లను కఠినంగా శిక్షించాలి

**ప్రజాపక్షం / దండేపల్లి :** నల్లగొండ జిల్లాలో సర్పంచ్ అభ్యర్థి భర్తను కిడ్నాప్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దండేపల్లి గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం అధ్యక్షుడు అల్లంల కుమారస్వామి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం దండేపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్మమర్రు గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ అభ్యర్థి భర్త యాదగిరి, యాదవ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి కావడం వల్లే మంత్రి కోమటిరెడ్డి అనుచరులు కిడ్నాప్ చేశారని ఆరోపించారు. నామినేషన్ ఉపసంహరించుకోవాలని బెదిరింపులకు పాల్పడ్డారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు అనుకూలంగా ఉన్నట్లు నటిస్తూ నామినేషన్ వేయకుండా భయభ్రాంతులకు గురిచేస్తోందని మండిపడ్డారు. కిడ్నాప్ కు పాల్పడిన వారిని ఎన్నికల నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం తొలగించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని కోరారు. సమావేశంలో యాదవ సంఘం సభ్యులు చౌదరి గంగయ్య, చెన్నవేని భాను ప్రసాద్, అరిగెల సురేష్, రాంపల్లి మహేష్, అరిగెల సత్యనారాయణ పాల్గొన్నారు.



## దండేపల్లి ఎస్ఐ, ఆర్ఓలను సస్పెండ్ చేయాలి

### మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



**ప్రజాపక్షం / మంచిర్యాల :** ఎన్నికల కోడ్ ఉల్లంఘించి, అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న దండేపల్లి ఎస్ఐ, ఎన్నికల రిటర్నింగ్ అధికారిని తక్షణం విధుల నుంచి తొలగించాలని మంచిర్యాల మాజీ ఎంఎల్ఏ నడిపెల్లి దివాకర్ రావు డిమాండ్ చేశారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దండేపల్లి మండలం పాత కొమ్ము గూడెం గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ అభ్యర్థి మాధవి నామినేషన్ ఉపసంహరణ గడువు మధ్యాహ్నం 3 గంటలకు ముగిసినప్పటికీ, ఎస్ఐ, కాంగ్రెస్ నాయకుల అండదండలతో 4:20 గంటలకు వెనుక ద్వారం ద్వారా అభ్యర్థిని లోపలికి పంపించి విత్ డ్రా చేయించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. అక్కడే ఉన్న తమ పార్టీ నాయకులు దీనిని ప్రశ్నించగా, ఎస్ఐ వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ కేసులు పెడతామని హెచ్చరించారని తెలిపారు. ఈ విషయమై తాను 4:38 గంటలకు కలెక్టర్ కు ఫోన్ చేయగా, మొదట సమయం లోపే వచ్చారని చెప్పారని, తాము ఆధారాలతో ఉన్నామని చెప్పాక విత్ డ్రా కాలేదని తెలిపారని వివరించారు. చివరకు రాత్రి 9 గంటలకు కలెక్టర్ ఫోన్ చేసి ఆర్ఓ విత్ డ్రా ఆమోదించారని, తాను ఆర్ఓపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తానని చెప్పారన్నారు. అధికార పార్టీకి మద్దతుగా నిలుస్తూ నిబంధనలను తుంగలో తొక్కిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, టిబిజికెఎస్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


## పిఎసిఎస్ నూతన సీఈవో బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన సీఈవోగా గోలి స్వామి,గురువారం బాధ్యతలు స్వీకరించాడు.ఇప్పటివరకు పని చేసిన నాగభూషణం,బోథ్ సీఈఓ గా బదిలీ పై వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు సహకరించిన రైతు సోదరులకు ఖాతాదారులకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా రోశయ్య వర్ధంతి

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పురపాలక కార్యాలయంలో మాజీ సిఎం రోశయ్య వర్ధంతిని గురువారం నిర్వహించామన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో గీతా యజ్ఞం



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలం గురువారం ఆధ్యాత్మిక వాతావరణం అలుముకుంది. మండలకేంద్రంలోని లక్ష్మీ నారాయణ ఆలయంలో పురోహితుడు సంజీవ్‌శర్మ చేతుల మీదుగా గీత యజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధర్మ సంకల్పం చేసుకున్నారు. అదేవిధంగా మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో గల దత్తాత్రేయుని ఆలయంలో దత్త జయంతిని నిర్వహించారు. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జగదంబ దేవి ప్రథమ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్:** ఖానాపూర్ మండలంలోని బావాపూర్(ఆర్) గ్రామంలోని శ్రీ జగదంబ దేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవం గురువారం గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు.అర్చకులు అభిలాష శర్మ ఆద్వర్యంలో జగదంబ అమ్మవారికి పంచామృత అభిషేకం,గణపతి పూజ,నవగ్రహ,మండల,చండీ హోమాలను జరిపించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు,మహా అన్నదానాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,భక్తులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవ సర్పంచ్‌కు సన్మానం



**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :** ఖానాపూర్ మండలంలోని దాసు నాయక్ తాండ సర్పంచ్ స్థానలో ఏకగ్రీవమైంది.సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యారు.సర్పంచ్ గా లావుడ్యా తరణ్ భాయి,వార్డు సభ్యులు గుగ్లావత్ లక్ష్మి,కైలాష్,అర్జున్‌లతో పాటు ఉప సర్పంచ్ ను సైతం కుడిమేత మంగుల మారుతిన ని ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులను గ్రామస్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వినేష్,సురేష్ నాయక్,లాలు,రామారావు,పెద్దులు,పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మోహన్ రావు ప్రజా ట్రస్ట్ చేయూత

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా మండలంలోని మాటేగాం గ్రామానికి చెందిన అగ్రే పోసాని యొక్క ఇల్లు కరెంటు షాక్ వల్ల పూర్తిగా కాలిపోవడం జరిగింది.పోసాని కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోంస్లే మోహన్ రావు పాటిల్ వెళ్లి వారికీ జరిగిన సంఘటన గురించి తెలుసుకొని వారు ఏర్పాటు చేసిన ట్రస్ట్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు చైర్మన్ భోస్లే మోహన్రావు పాటిల్ ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు.అదే విధంగా మోహనరావు పాటిల్ మాట్లాడుతూ అనుకోని సంఘటనటు జరిగినప్పుడు ఎల్లపుడు మా ట్రస్ట్ సహాయం చేయడంలో ముందు ఉంట్టుది అని భరోసా కల్పిస్తూ ,వీరితో పాటు మాజీ ఎంపీపీ సుభాష్ పాటిల్ మాజీ సర్పంచ్ శ్యామ్ రావు,శ్రీకాంత్ దేవరావు,గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.

# ప్రజాస్వామ్యంలో ఎన్నికలే ప్రతిష్టాత్మకం

**ఉమ్మడి జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం శాంతియుత పారదర్శక గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలీసుశాఖ సర్వం సిద్ధం శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణనే పోలీసుశాఖ ప్రధాన ధ్యేయం స్వేచ్ఛయుతంగా పౌరులు హక్కును విని-యోగించుకునే విధంగా అన్ని ఏర్పాట్లు సిద్ధం ఉమ్మడి జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం**

**ఎన్నికల భద్రతా చర్యలపై రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి సమీక్ష సమావేశం**

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ప్రజాస్వామ్యంలో ఎన్నికలే అత్యంత కీలకమని, స్తానిక ఎన్నికలను అందరు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు వారి ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే వాతావరణాన్ని కల్పించడం పోలీసుల ప్రధాన బాద్యత అని రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఉమ్మడి జిల్లా పోలీసు అదికారులతో సమీక్ష సమావేశాన్ని తెలంగాణ రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి నిర్వహించారు. ఈ సమావేశంలో నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య, కామారెడ్డి జిల్లా ఎస్పి యం. రాజేశ్ చంద్రలు పుష్పగుచ్చాలతో సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సమీక్షా సమావేశంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్ల విషయాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లకు ప్రత్యేక భద్రతా ప్రణాళికలు బైండోవర చర్యలు, చెక్‌పోస్టులు, ఎన్‌ఫోర్సుమెంటు బృందాల పనితీరు, స్వాధీన పరుచుకున్న వివరాలు పోలింగ్ రోజు భద్రతా ఏర్పాట్లు, మొబైల్ టీములు, క్విక్ రెస్పాన్సు టీములు తదితర అంశాలను సమగ్రంగా వివరించారు. జిల్లా పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ ఏసిపిలతో డిజిపిలతో స్వయంగా మాట్లాడి వారి పరిధిలోని భద్రతా ఏర్పాట్లను, సమస్యలను, సిబ్బంది వినియోగంపై ప్రత్యక్ష వివరాలు క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్ పోలీసు కమిషనర్ పి. సాయి చైతన్య, కామారెడ్డి జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్, నిజామాబాద్ అదనపు డిసిపి (అడ్మిన్) బస్వా




రెడ్డి, కామారెడ్డి అదనపు ఎస్‌పి (అడ్మిన్) నరసింహా రెడ్డి, కామారెడ్డి ఏఎస్‌పి చైతన్యరెడ్డి, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ ఏసిపిలు రాజా వెంకట్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, కామారెడ్డి డిఎస్‌పిలు నిజామాబాద్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ శ్రీశైలం, ఎలక్షన్ సెల్ ఇన్ చార్జి ఇన్స్‌పెక్టర్ వీరయ్య, నిజామాబాద్, కామారెడ్డి సిఐలు, ఐటి కోర్ ఇబ్బంది పాల్గొన్నారు.

# రాణాకలాన్‌లో ఘనంగా దత్త జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని రాణా కలాన్ గ్రామంలోని మాణిక్ ప్రభు మఠంలో దత్తాత్రేయ జయంతి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గత 136సంవత్సరాల క్రితం నిర్మించిన మఠంలో ప్రతి సంవత్సరం పౌర్ణమికి ఒకరోజు ముందు దత్త జయంతి నిర్వహించడం ఆనవాయితీ. 136సంవత్సరాల క్రితం సాయిని నరసింహులు అనే వ్యక్తి మాణిక్ ప్రభు యోగిపై రచనలు, కీర్తనలు చేసి మానిక్ ప్రభు యొక్క పాదుకలను గ్రామంలో ఏర్పాటు చేయడంతో అప్పటి నుంచి మార్గశిర మాసం శుద్ధ చతుర్ధతి రోజున దత్తాత్రేయుని జయంతిని గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తారు. ఈ మేరకు భక్తులు దత్తాత్రేయుని పల్లకిలో ఉంచి గ్రామంలో ఊరేగించి పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం మఠంలో ఏర్పాటు చేసిన నామకరణ మహోత్సవంలో దత్తాత్రేయున్ని ఉయ్యాలలో పడుకోబెట్టి నామకరణ మహోత్సవం నిర్వహించారు. అయితే సంతానం కలగని మహిళలు దత్తాత్రేయున్ని ఒళ్లో ఉంచుకుంటే సంతానం ప్రాప్తిస్తుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. దీంతో సంతానం లేని దంపతులు దత్తాత్రేయున్ని ప్రతిమను ఒళ్లో పెట్టుకొని సంతానం ప్రాప్తించాలని మొక్కులు మొక్కుకున్నారు. అలాగే చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు మఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత నాలుగు రోజుల క్రితం ప్రారంభమైన గీతాయజ్ఞం నేటితో పూర్తికానుండగా నేడు ముగ్గింపు యజ్ఞ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమానికి



భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బిళ్ల సుమలత అనిల్ రెడ్డి, నాయకులు, గ్రామస్తులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు కోరుతూ దేశ వ్యాప్త ఉద్యమం

## ఎస్‌టిఎఫ్‌ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చావ రవి

**ప్రజాపక్షం/ తొర్రూరు :** సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష మినహాయింపు ఇవ్వాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(ఎస్టీఎఫ్ఐ) ఆధ్వర్యంలో దేశ వ్యాప్త ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్‌టీఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చావ రవి తెలిపారు. గురువారం డివిజన్ కేంద్రంలోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో ఎ.మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశంలో చావ రవి పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు వచ్చి రెండు నెలలు గడుస్తున్నా తీర్పుపై సమీక్ష కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. ఈ నెల 10న జాతీయ స్థాయిలో ఢిల్లీలో రౌండ్ టేండ్ సమావేశం, జనవరి 5న రాష్ట్ర, కేంద్రంలో ధర్నా, జనవరి 29న మార్చ్‌టు పార్లమెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగులకు రక్షణ కల్పిస్తామనే భరోసా కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌సీటీఈ నోటిఫికేషన్ ప్రకారమే 2010 ఆగస్టు 23కు ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని పేర్కొన్నందున గత 15 సంవత్సరాలుగా టెట్ వ్రాయాలనే ఆలోచన చేయలేదని, డీఎస్సీ పరీక్ష వ్రాసి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఇప్పుడు అర్హత పరీక్ష వ్రాయాలనడం హాస్యాస్పదమన్నారు. సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాలకు రక్షణ కల్పించడంతో పాటు విద్యారంగంలో సంక్షోభాన్ని నివారించడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సీనియర్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపునిస్తూ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో చట్టం చేయాలని, జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి అభ్యంతరకరంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్త అవుతున్నా మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు జరపడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి మాట్లాడుతూ ఆదివారం మహబూబాబాద్ జిల్లాలో జరిగే జిల్లా కమిటీ విస్తృత సమావేశం విజయంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, జిల్లా ఉపాధ్యక్షులు నామ వెంకటేశ్వర్లు, కోశాధికారి నాగమల్లయ్య, కార్యదర్శులు వివేక్, భద్రునాయక్, జనార్ధనాచారి, హుస్సేన్, హరినాయక్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న స్థానిక పోరు

**ప్రజాపక్షం/గూడూరు;** మొదటి విడత ఎన్నికల స్థానిక పోరు గ్రామాల్లో మొదలైంది.ఒకపక్క వరికోతలు జరుగుతుంటే మరోపక్క ఎన్నికల ప్రచార హోరు జోరుగా సాగుతుంది.దీంతో గ్రామంలో కూలీ పనులు చేసుకోనే వారికి చేతినిండా పని దొరికినట్లు అయ్యింది.మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంతో పాటు 40 గ్రామ పంచాయతీలకు మొదటి విడతలో ఈ నెల 11వ తేదీన ఎన్నికలు జరుగుతుండగా మూడో తేదీ బరిలో ఉన్న అభ్యర్థులు నిలిచారు.దీంతో సర్పంచ్ లుగా ఉన్న అభ్యర్థులు వార్డుసభ్యులు తమ ప్రచారానికి నడుము కట్టి ముందు ప్రచారంలో కోనసాగుతున్నారు. ప్రధాన సమస్యగా ఉన్న కోతుల బెడద కుక్కల బెడ ద బరిలో ఉన్న నాయకులకు ఒక సవాలుగా ఉండగా దా నిని ప్రచారం అస్త్రాలుగా చేసుకోని ప్రచారం కోనసాగిస్తున్నారు.

## ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/బాల్కొండ :** మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఖాళీగా ఉన్న పీజీటీ బోటనీ పోస్ట్, పీజీటీ హిందీ పోస్టులకు (గంటల ప్రాతిపదికన) అర్హత గల ఉపాధ్యాయుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పీజీటీ బాటనీ పోస్టుకు పీజీలో 55 శాతం ఉత్తీర్ణత, బీఎడ్ కలిగి ఉండాలన్నారు. పీజీటీ హిందీ పోస్ట్‌కు హిందీ పండిత్ లేదా బీఎడ్‌తో టెట్ అర్హత ఉండాలన్నారు. అర్హులైన ఉపాధ్యాయులు 6 లోగా సంబంధిత కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## దివ్యాంగులను ప్రోత్సహించాలి : ఎంఇఒ



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** దివ్యాంగులను చిన్నచూపు చూడకుండా ప్రోత్సహించాలని ఎంఈఓ స్వామి అన్నారు. పట్టణంలోని భవిత కేంద్రంలో గురువారం నిర్వహించిన దివ్యాంగుల దినోత్సవాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దివ్యాంగుల్లో ఎంతో ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలన్నారు .దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ సత్యరమేష్, ఉపాధ్యాయులు వాసుదేవ్, ప్రత్యేక ఉపాధ్యాయుడు రామకృష్ణ, ఐఈఆర్ జలందర్, కిషన్, ఫిజియోథెరపిస్ట్ మనీషా, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి గోవిందామాంబల కళ్యాణ మహోత్సవం



**ప్రజాపక్షం/బాల్కొండ :** మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో 21వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామిగోవిందామాంబల కళ్యాణ మహోత్సవాన్ని గురువారం పూజారి ప్రవీన్ దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామిగోవిందమాంబల కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా ముందుగా ఎదుర్కొలు నిర్వహించి కళ్యాణ ఘట్టాన్ని పూర్తి చేశారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రికి భజన కార్యక్రమాలు కొనసాగాయి. కళ్యాణాన్ని తిలకించేందుకు మండలంలోని వివిధ గ్రామాల భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించి తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, మండలంలోని భక్తులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ మెటీరియల్‌ను పరిశీలించిన అబ్జర్వర్

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** గ్రామ పంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి.వి. శ్యాం ప్రసాద్ లాల్ గురువారం ఆయా మండలాల్లో పర్యటించి ఎన్నికల ఏర్పాట్లను క్షేత్రస్తాయిలో పరిశీలించారు. బోదన్ ఎంపిడివో కార్యాలయంలో ఎన్నికల సామాగ్రిని పరిశీలించిన అబ్జర్వర్, పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోసం చేపట్టిన ఏర్పాట్లను గమనించారు. అనంతరం ఎడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాట్లను, పోలింగ్ మెటిరియల్‌ను పరిశీలించారు. నిబందనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు ఉన్నాయా లేవా అని నిశితంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నోడల్ అధికారులు పవన్ కుమార్, సునీల్, స్థానిక అధికారులున్నారు.